www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 11 అక్టోబర్ 2023

5

వైఎస్ఆర్

ఆరుతడి పంటల కోసం కెసికి నీరు విడుదల

చాపాడు : కెసి కాలువ పరిధిలో సాగవుతున్న ఆరుతడి పంటల కోసం మంగళవారం సాగునీటిని విడుదల చేశారు. రాజోలి ఆనకట్ట నుండి కెసి కాలువకు 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు అధికారులు ప్రకటించారు. ఆరుతడి పంటలకు సాగునీరు అందించే లక్ష్యంతో పది రోజులపాటు కాలువకు నీరు విడుదలయ్యేలా చర్యలు తీసుకున్నట్లు ప్రకటించారు. కెసి కాలువ పరిధిలో 52 వేల ఎకరాలలో ఆరుతడి పంటలు సాగైనట్లు అధికారులు పేర్కొన్నారు. రైతులు ఈ నీటిని ఆధారం చేసుకొని వరి సాగు చేపట్టవద్దని సూచించారు.

నకిలీ విత్తనాల కలకలం

జిల్లాలో నాసిరకపు శనగల పంపిణీ కలకలం రేపింది. ప్రతి ఏటా రబీలో అత్యధిక విస్తీర్ణంలో బుడ్డశనగను సాగు చేస్తారు. 2023-24 ఖరీఫ్ సీజన్ కొండెక్కిన నేపథ్యంలో రబీపై రైతులు ఆశలు పెంచుకున్నారు. విత్తన ఏజెన్సీలు రైతుల పెద్దఎత్తున నాసిరకపు నల్లశనగలను అంటకట్టే ప్రయత్నం ఎర్రగుంట్ల మండలంలో వెలుగులోకి వచ్చింది. విత్తనాల్ని, పురుగు మందులను నియోజకవర్గ అగ్రిల్యాబ్‌ల్లో పరీక్షించిన అనంతరం పంపిణీ చేస్తామన్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హామీ పరిహాసానికి గురవుతోంది.

- ఎర్రగుంట్లలో రైతుల తిరస్కరణ
- రెండు లోడ్ల శనగలు పంపిణీ నిలిపివేత
- అగ్రిల్యాబ్స్ పనితీరుపై సందేహాలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో బుడ్డశనగ సాగవుతోంది. జిల్లాలోని 16 నుంచి 21 మండలాల్లో 1.80 లక్షల నుంచి 2.42 లక్షల ఎకరాల విస్తీర్ణంలో బుడ్డశనగను సాగు చేస్తారు. 2023 -24 ఖరీఫ్ సీజన్ కొండెక్కిన నేపథ్యంలో రైతాంగం రబీ సీజన్ పంటల సాగుపై ఆశలు పెంచుకుంది. ప్రభుత్వం 74.120 క్వింటాళ్లలో బుడ్డశనగ విత్తనాల్ని మంజూరు చేసింది. 40 శాతం సబ్సిడీని వర్తింపజేసింది. జిల్లా వ్యవసాయ శాఖ 432 రైతు భరోసా కేంద్రాల్లో పంపిణీ ఏర్పాట్లు చేసింది. ప్రతి రైతుకూ కనిష్టంగా 20 కిలోల నుంచి గరిష్టంగా 200 కిలోల మేర పంపిణీ చేస్తోంది. మంగళవారం ఎర్రగుంట్ల మండలం కల్లమల, పోట్లదుర్తి ఆర్‌బికెల్లో పంపిణీకి ఏర్పాట్లు చేసింది. రైతులు బస్తాలను విప్పి విత్తనాల్ని పరిశీలించి విస్తుపోయారు. ఇందులో 40 శాతం మేరకు నల్లరకం కలిగిన బుడ్డశనగ విత్తనాలు ఉండటాన్ని గమనించడం ద్వారా నాసిరకపు విత్తన పంపిణీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నాసిరకపు విత్తన పంపిణీ వ్యవహారం వెలుగులోకి రావడంతో వెలుగు

రైతులు నల్లరకపు బుడ్డశనగ విత్తనాల్ని తీసుకోవడానికి తిరస్కరించడం చర్చనీయాంశంగా మారింది. మండల వ్యవసాయ శాఖకు రెండు వాహనాల్లో వచ్చిన విత్తనాల్ని వెనక్కి పంపించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన అగ్రిల్యాబ్స్ పనితీరుపై సందేహాలు వ్యక్తమవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. విత్తనం నుంచి పురుగు మందుల వరకు ఇన్‌పుట్స్ అన్నింటినీ పరీక్షించిన అనంతరం రైతులకు అందిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ పరిహాసానికి గురవుతోంది. మండల వ్యవసాయ శాఖ నల్లబుడ్డగ విత్తనం వచ్చిన మాట వాస్తవమేనని అంగీకరించడం విశేషం. దీనిపై జిల్లా వ్యవసాయశాఖ అధికారిని సంప్రదించగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం.

ఇవిఎంల ఎఫ్ఎల్‌సికి హాజరవ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

త్వరలో నిర్వహించనున్న ఇవిఎంల ఫస్ట్ లెవెల్ చెక్ (ఎఫ్ఎల్‌సి) కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరవ్వాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. మంగళవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ వి. విజయ్ రామరాజు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జెసి గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్ సి ప్రక్రియ విధానంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇవిఎంల పనితీరుకు సంబంధించి ఎఫ్ఎల్‌సి ప్రక్రియ అనేది చాలా ముఖ్యమైన అంశమని, నిర్వహణ సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. అందుకోసమే ఆయా పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరవ్వాలన్నారు. ఎఫ్ఎల్‌సికి సంబంధించి ఎలక్షన్ కమిషన్ నుంచి షెడ్యూల్ రాగానే రాజకీయ పార్టీలకు సమాచారం అందిస్తామన్నారు. జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇవిఎం స్టేటస్ విషయానికి వస్తే 6021 (23శాతం) బియూలు, 5501 (12శాతం) సీయూలు, 5952 (12శాతం) వివి ప్యాట్‌లు ఉన్నాయని వాటన్నింటినీ కూడా ఇప్పటికే పూర్తిగా స్కాన్ చేశామన్నారు. బియు, సియు లకు అన్నింటికీ కూడా యాక్సెప్టెన్సీ టెస్ట్ కూడా పూర్తి చేశామన్నారు. ఇవిఎంల ఎఫ్ఎల్ సి తర్వాత రాండమైజేషన్ చేస్తామని, వాటి భద్రత అంశంలో ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల మేరకు రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో మాక్ పోల్ కూడా నిర్వహిస్తామని చెప్పారు. ఆ సందర్భంగా ఇవిఎంలకుసంబంధించి రాజకీయ పార్టీలకు ఏవైనా సాంకేతిక పరమైన సందేహాలు ఉన్నా సంబంధిత బెల్ ఇంజనీరింగ్ అధికారులు నివృత్తి చేస్తారన్నారు. ఓటరు జాబితా అంశానికి సంబంధించి రాజకీయ పార్టీల నుంచి అందిన ఫిర్యాదులను వందశాతం పరిశీలన పూర్తి చేశామన్నారు. ఫామ్ 6, 7, 8 లపై ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని చెప్పారు. అక్టోబర్ 27న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ పబ్లికేషన్ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.హరి ప్రసాద్ , సగిలి గురప్ప , జి. లక్ష్మణ్ రావు, శశిభూషన్ రెడ్డి ప్రసాద్ గౌడ్ , డా.బి శ్రీనివాసులు మల్లికార్జున జ్ఞానేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్

విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం

ప్రజాశక్తి - కడప

కడప విద్యుత్ భవన్‌లో మంగళవారం నిర్వహించి ప్రత్యేక విద్యుత్ అదాలత్‌లో ముగ్గురు వినియోగదారుల విద్యుత్ సమస్యలపై ఎక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక విద్యుత్ లోక్‌అదాలత్ చైర్మన్ వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి మాట్లాడుతూ విద్యుత్ ఎస్ఇ ఎస్. రమణ, కడప డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.నరసింహ ప్రసాద్ పనితీరు మెరుగ్గా ఉందని వారిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. కడప జిల్లాలో విద్యుత్ సమస్యలు తక్కువగా ఉన్నాయంటే బాగా పని చేస్తున్నారని అర్థమవుతుందన్నారు. ప్రత్యేక విద్యుత్ అదాలత్ ఉద్దేశించి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్ పర్సన్ వి శ్రీనివాస ఆంజనేయ మూర్తి మాట్లాడారు. ప్రభుత్యము నిర్వహిస్తున్న స్పందన, జగనన్నకు చెపుతాం వంటి కార్యక్రమాల విశేష స్పందన వలన సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కారం అవుతుండడం వల్ల మా వద్దకు వచ్చే సమస్యలు చాలా వరకు తగ్గాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సభ్యుడు ఫైనాన్స్ రామ్మోహన్ రావు, టెక్నికల్ ఎస్ఎల్ అంజనీ కుమార్, కడప ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. నరసింహ ప్రసాద్, ఇంజినీర్లు, అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులకు సమస్యను వివరిస్తున్న వినియోగదారుడు

మైనార్టీలపై చిత్తశుద్ధి లేని టిడిపి

ప్రజాశక్తి-చెన్నూరు

మాట్లాడుతున్న వైసిపి మైనార్టీ కన్వీనర్ అన్వర్‌బాష

ఇటీవల తెలుగుదేశం పార్టీ అగ్ర నాయకులు అందరూ కూడా అవినీతి కేసులలో కూరుకుపోయి జైలలో మగ్గుతుంటే, గల్లీలో ఉండే కొంతమంది టిడిపి పార్టీ నాయకులు వాటిని ప్రజలలో పక్కదారి పట్టించేందుకు వైసిపి నాయకుల మీద బురదజల్లే కార్యక్రమం చేపడుతున్నారని వైసిపి నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ అన్వర్‌బాష పేర్కొన్నారు. మంగళవారం ఆయన మైనార్టీ నాయకులతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు మంత్రి పదవిలో స్థానం కల్పించకుండా మైనార్టీలపై పక్షపాతం వహించిందని చెప్పారు. అలాంటిది మైనార్టీలపై ఏదో కపట ప్రేమ నటిస్తూ నేడు మైనార్టీల జపం చేస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అవినీతిపై మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మండిపడ్డారు, ఏదైనా మైనార్టీలకు లబ్ధి చేకూరిందంటే కీ.శే. ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో, మళ్లీ ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ద్వారానే మైనార్టీలకు మేలు జరిగిందని ఆయన అన్నారు. సాయిబాబా థియేటర్, హరిప్రియ హోటల్, పుత్త ఎస్టేట్, వంటి వాటిపై బహిరంగ చర్చకు మేము సిద్ధమని పుత్త ఎస్టేట్ లోనే చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని, మీరు ఎప్పుడు చెప్తే అప్పుడు మేము చర్చకు వస్తామని ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులకు సవాల్ విసిరారు, సమావేశంలో వైసిపి మైనార్టీ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కరీం, మండల కో – ఆప్షన్ నెంబర్ వారిష్, ఎంపీటీసీ సాదిక్ అలీ, మాజీ ఎంపీటీసీ మునీర్ అహ్మద్, అబ్దుల్ రబ్, ఉప సర్పంచ్ జుమన్, హ్రజత్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

కలసపాడు : అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఎస్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం కలసపాడులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.జె.కవిత, అదే పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వి.సలోమి సత్యవతి, ఎంపిపియస్ దూలంవారిపల్లెలో ఎస్‌జిటిగా పనిచేస్తున్న ఎన్.శివారెడ్డి, కాశినాయన మండలంలో పనిచేస్తున్న వాకా చంద్రశేఖర్ ను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.ప్రేమ్ సాగర్, ఎస్ఇయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి మండల అధ్యక్ష ,ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు సత్యనారాయణ, వెంకటరెడ్డి, బాలచెన్నయ్య, ప్రసాద్, భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, గురుప్రసాద్, పాల్గొన్నారు.

స్వస్థలం చేరిన సిద్దవటం వాసి

కడప : ఎపిఎన్ఆర్‌టిఎస్ సహకారంతో సిద్ధవటం మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన శివయ్య నాయుడు స్వస్థలానికి సురక్షితంగా చేరినట్లు ఏపీ ఎన్ఆర్‌టిఎస్ డైరెక్టర్ బి.హెచ్.ఇలియాస్ తెలిపారు. రెండు సంవత్సరాల కిందట శివయ్య నాయుడు కుటుంబ పోషణ కోసం కువైట్ వెళ్లారన్నారు. అక్కడ నానా అవస్థలు పడ్డాడని, రెండు నెలల కిందట అనారోగ్యానికి గురై ఇండియాకు వెళ్లడానికి తమను ఆశ్రయించారన్నారు. ఈ విషయాన్ని అతని తండ్రి గల్ఫ్ కో–కన్వీనర్ గోవిందు నాగరాజు, గల్ఫ్ ప్రతినిధి షేక్ ఫయాజ్‌కు తెలపగా వారు గల్ఫ్, కువైట్ కన్వీనర్లు ఇలియాస్ బి.హెచ్, ముమ్మడి బాలిరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. వెంటనే స్పందించి పాస్‌పోర్ట్ ఇప్పించి ఇండియాకు తీసుకొచ్చారు. ఎఆన్‌టిఎస్ సభ్యులు, ముఖ్యమంత్రికి బాధితుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

కడప : కడప రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసం షేక్ మాసుం బాష ఆ దేశాల మేరకు మంగళవారం ఉదయం అందిన సమాచారం మేరకు కడప విజిలెన్స్ అధికారులు, సిద్ధవటం సిఎస్‌డిటిలతో కలిసి చింతకొమ్మదిన్నె.దిన్నె మండలం, జాతీయ రహదారి–40 లో కడప నుంచి రాయచోటికి వెళ్లే రహదారిలో లారీలో రేషన్ బియ్యం రవాణా చేస్తున్నారనే సమాచారం పై తనిఖీలు చేశారు. లారీని ఆపి తనిఖీ చేయగా 1137 బస్తాలతో కూడిన సుమారు 28,425 కేజీల(284.25 క్వింటాల్) రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. లారీని చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఆర్. వి.సాంబ శివ రావు, అక్రమ రవాణాకు సహకరించిన లారీ డ్రైవర్ పఠాన్ మున్నా , లారీ ఓనర్ రేకుల రమణయ్య పై క్రిమినల్ నమోదు చేశారు. కార్యక్ర మంలో విజిలెన్స్ అధికారులు జి. ఇదురు బాష , ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఇ.బాల గంగాధర్ రెడ్డి, ఏవో జి. శ్రీనివాసులు, ఏజీ మైన్స్, డి.రంతు బాష మర్రి అయ్యవారయ్య పాల్గొన్నారు.

టిడిపి గెలుపు ఖాయం : శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగిన తెలుగుదేశం పార్టీకి 150 నుంచి 160 సీట్లు రావడం ఖాయమని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ద్వారకా నగర్‌లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి లండన్‌కు వెళ్లి కుట్రలు, కుతంత్రాలు చేశారని తెలిపారు. పోలీసులకు ఆదేశాలు ఇచ్చి నారా చంద్రబాబు నాయుడును సంబంధం లేని కేసులో జైలుకు పంపించారని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి పోలీసుల మీద తీవ్ర ఒత్తిడి తేవడంతోనే రిమాండ్ రిపోర్టులు తయారు చేశారని చెప్పారు. ఎక్కడైనా ప్రభుత్వం అనేది ఒక నిరంతర ప్రక్రియ అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ అనేది ఒక చట్టం ద్వారా వచ్చిన ఒక కార్యక్రమమని చెప్పారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఎన్నో విభాగాలకు నిధులు విడుదల చేస్తూ ఉంటారని పేర్కొన్నారు. విడుదల చేసిన అన్ని విభాగాల నుంచి ముఖ్యమంత్రికి ఏమైనా కమిషన్లు వస్తుంటాయా అన్న విషయంపై విచారణ జరిపిస్తామని తెలిపారు. నాలుగున్నర సంవత్సరాల పరిపాలన కాలంలో జగన్మోహన్ రెడ్డి ఎన్ని వేల కోట్ల రూపాయలు తిని ఉంటారో లెక్కలు చెప్పాలని చెప్పారు. జగన్మోహన్ రెడ్డిని కూడా బాధ్యుడును చేస్తే టీడిపి ప్రభుత్వం వచ్చాక జైలుపాలు అవుతాడని పేర్కొన్నారు. సమావేశంలో కడప నియోజకవర్గ ఇన్చార్జి మాధవి పాల్గొన్నారు.

మహనీయులను స్మరించుకోవాలి

బద్వేలు : మహనీయులను స్మరించుకోవాల్సిన బాధ్యతపై అందరిపై ఉందని బహుజన సమాజ్ పార్టీ బద్వేల్ ఇన్‌ఛార్జి నుసిమి, గౌస్ పీర్ పేర్కొన్నారు. మంగళవారం వివిధ పార్టీ నాయకులు, ప్రజాసంఘాలను కలుపుకొని ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందరంగా వారు మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీ యవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయ క్కర్లేని పేరని అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నం తకాలం పదిలంగా ఉంటుందని చెప్పారు. అంటరానితనంపై ఆయన పూరిం చిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉన్నాయని చెప్పారు. చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారన్నారు. కార్యక్ర మంలో సామాజిక చైతన్య సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.వి చంద్రశేఖర్, రాష్ట్ర అధ్యక్షులు ఇరుపోతు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు, జనసేన నాయకులు మురళి, అంబేద్కర్ భవన అధ్యక్షులు కూకట్‌పల్లి మురళి, మాజీ కౌన్సిలర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రికెట్ కిట్లు పంపిణీ

కడప అర్బన్ : ప్రభుత్వ పురుషుల కళాశాల విద్యార్థులకు ఇటీవల కళాశాలలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో విజేతలైన జట్టుకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు పోతుల వెంకటరామిరెడ్డి క్రికెట్ కిట్లను అందజేశారు. ఇటీవల కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ హజరతయ్య ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆనాటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి క్రికెట్ కిట్లను బహుమతిగా అందజేస్తానని హామీ ఇచ్చారు. హామీ మేరకు నగరంలోని తన కార్యాలయంలో ఆయన సంస్థ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు, లయన్స్ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఆర్. రంగనాథరెడ్డి, ఆల్ఫోన్స్, బాబు సమక్షంలో క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు.

సర్టిఫికెట్లు ప్రదానం

కడప అర్బన్ : కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థులు రెండు నెలల ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన సందర్భంగా సర్టిఫికెట్లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీం బాషా, మాట్రిక్స్ అధినేత ప్రశాంత్ చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఉన్నత కళాశాల విద్య శాఖ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు అదనంగా రెండు, నాలుగు నెలల ఇంటర్న్ షిప్ ను ప్రవేశపెట్టారు. నూతన విద్యా విధానంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు డిగ్రీతోపాటు ఉపాధిని పొందే విధంగా ఇంటర్న్‌షిప్ ఎంతో ఉపయోగపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం బాషా తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గురివి రెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి దేవి, డాక్టర్ గురు మోహన్ రెడ్డి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు, మా ట్రిక్స్ సంస్థ అధినేత ప్రశాంత్, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

కాశినాయన : యుటిఎఫ్ మండల నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షులుగా బి.భాస్కర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఏ లక్ష్మిరెడ్డిచ ఉపాధ్యక్షులుగా సునీల్ కుమార్, ప్రధాన కార్యదరిగ్నా ఎం అన్వేష్, కోశాధికారిగా వి.సుగుణ రావు, కార్యవర్గ సభ్యులుగా పీర్ బాషా, మారుతి, నాగమణి, జిల్లా కౌన్సిలర్లుగా కె. జోజయ్య ,కె. చెన్న కృష్ణయ్య, ఏ.ఆనందరావు,, కె.పిచ్చయ్య ఆడిట్ కమిటీ సభ్యులుగా వెంకటస్వామి ఎన్నుకున్నారు.

పంచాయతీ అభివృద్ధి సూచికపై అవగాహన

ప్రజాశక్తి-కడప సిటీ

మాట్లాడుతున్న జడ్‌పి సిఇఒ సుధాకర్‌రెడ్డి

పంచాయతీ అభి వృద్ధి సూచికపై జడ్‌పి డిపిఆర్‌సి సమావేశ భవనంలో జిల్లాలోని ఎంపిడిఒలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఎస్‌ఒలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో 17 అంశాలలో డేటా ఎంట్రీ గురించి టిఒటిలు విశదీకరించారు. ఆరోగ్యం, విద్య, పౌష్టికాహారం, మహిళా సాధికరత, ఆర్థిక స్వావలంబన, ఉపాధి పనులు వంటి అంశాల్లో డేటా తయారు చేసి సచివాలయ సిబ్బంది అందరూ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే సచివాలయం, మండల, జిల్లా ప్రణాళిక తయారు అవుతుందని జడ్‌పి సిఇఒ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కడప డిఎల్‌డిఒ వెంకటసుబ్బయ్య, జమ్మలమడుగు డిఎల్‌డిఒ సుబ్రమణ్యం, పులివెందుల ఎంపిడిఒ వెంకటేష్, ఎంపిడిఒలు, ఇఒఆర్‌డి, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, ఎఎస్‌ఒలు పాల్గొన్నారు.

సొంత నిధులతో మంచినీటి వసతి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల టౌన్

తాగునీటి కల్పించిన సర్పంచ్

మండల పరిధిలోని అక్కల రెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో జిల్లెల్ల, అక్కిరెడ్డిపల్లె గ్రామాలలో తీవ్ర మంచినీటి కొరత ఏర్పడడంతో సర్పంచ్ గోపాలమ్మ సొంత నిధులతో ఏర్పాటు చేశారు. పంచాయతీలో నిధులు లేకపోవడంతో ప్రజలకు ఏర్పడిన మంచినీటి కొరతను దృష్టిలో ఉంచుకొని సొంత నిధులతో ఏర్పాటు చేశామని చెప్పారు. గ్రామపంచాయతీకి మరిన్ని నిధులు కేటాయిస్తే గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలో వీధి రోడ్లు మరమ్మతు, కొత్త సిమెంట్ రోడ్లు వేయాలని, నిధుల కొరత వల్ల ఆగిపోయాయని,వచ్చిన వెంటనే ఏర్పాటు చేస్తాని తెలిఆపరు. వీధిలైట్లను కూడా తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలియజేశారు.

తయ్యిబ్ పాలిటెక్నిక్ ఆస్తుల క్రయవిక్రయాలకు తావు లేదు

కడప అర్బన్ : తయ్యిబ్ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటైన తయ్యిబ్ పాలిటెక్నిక్ కళాశాల ఆస్తుల విషయంలో క్రయ విక్రయాలకు తావు లేదని సొసైటీ కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్ బుఖారి, కోశాధికారి రఫిక్ ఖాన్ అన్నారు. మంగళవారం జిఆర్ స్ట్రీట్ లోని సొసైటీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తయ్యిబ్ వెల్ఫేర్ సొసైటీ పాత కమిటీని హై కోర్టు రద్దు చేసిందన్నారు. వారికి సొసైటీ పై, తయ్యిబ్ కళాశాల ఆస్థులపై ఎటువంటి హక్కులు లేవన్నారు. పాత కమిటీకి చెందిన వారు దొంగగా ఆస్తుల విక్రయానికి పాల్పడుతున్నారని, వీరిపై తాలూకా పిస్‌లో కేసు కూడా నమోదై ఉందన్నారు. తమ పై ఆపనిందలు,దూషణలు చేసేవారిపై చట్టప్రకారం తగిన చర్యలు త్వరలో చేపడతామన్నారు.

అభివృద్ధి కోసమే సొసైటీ స్థలం విక్రయం

ప్రజాశక్తి -కడప అర్బన్

మాట్లాడుతున్న ఖాదర్‌బాషా

తయ్యిబ్ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ స్థలాన్ని కళాశాల అభివృద్ధి కోసం విక్రయించామని అధ్యక్షులు ఖాదర్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003 నుంచి అధ్యక్షునిగా కొనసాగుతున్నానని పేర్కొన్నారు. కళాశాల నిర్వహణ కోసం నెలకు రూ.1.82 లక్షలు ఖర్చు వస్తుందని తెలిపారు. రామరాజుపల్లెలో ఉన్న స్థలాన్ని అమ్మే వచ్చిన సొమ్ముతో కళాశాలలో వసతులు మెరుగుపరచామని చెప్పారు. స్థల విక్రయం ద్వారా వచ్చిన సొమ్మును ఇవ్వాలంటూ కొంతమంది సభ్యులు బ్లాక్ మెయిల్ చేయడం మొదలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సొమ్ము ఇవ్వలేదని అనవసర ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో కూడా అధ్యాపకులకు జీతాలు ఇచ్చామని గుర్తు చేశారు. సమావేశంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ కమిషనర్ నాగలక్ష్మి

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - కడప సిటీ

విద్యార్థి దశనుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ కమిషనర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. నగరంలోని జాలాజీనగర్‌లోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో 'యాంటిడ్రగ్స్'పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ చదువుకున్న వారికి డ్రగ్స్ ఉపయోగించడం వల్ల వచ్చే నష్టాలు తెలియడం వల్ల మిగిలిన వారిలో కూడా అవగాహన కల్పించడం చాలా సులభం అవుతుందని చెప్పారు. సమాజ మార్పులో మహిళల పాత్ర చాలా ముఖ్యమని గుర్తు చేశారు. నార్కోటిక్స్ కేసులో దొరికిన నిందితులకు బెయిల్ కూడా దొరకదని, శిక్షలు కఠినంగా ఉంటాయని తెలియజేశారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌ను సాధించడంలో కావాల్సిన సహకారాన్ని ప్రతి విద్యార్థి అందజేయాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆలోచనలు గొప్పగా ఉంటాయని, వాటిని ఆచరించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని చెప్పారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కటీ కొత్తగా ఉంటుందని, ఆ దశలోనే డ్రగ్స్‌కు బానిసయ్యే మార్గాలు చాలా ఎక్కువగా ఉంటాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. వీర సుదర్శన రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని, తమ కళాశాల పిల్లలు డ్రగ్స్‌కు దూరంగా ఉంటారని, ఒకవేళ డ్రగ్ సంబంధించిన విషయాలు తమ కళాశాల విద్యార్థులకు తెలిస్తే దానికి సంబంధించిన అధికారులకు తెలియజేస్తారని మాట ఇచ్చారు. కార్యక్రమాన్ని తమ కళాశాలలో నిర్వహించినందునకు యాజమాన్యం తరపున ధన్యవాదాలు తెలిపారు.

ఆరోగ్యంగా ఉంటే ఎదైనా సాధించవచ్చు

కలసపాడు : ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని జెఎసి మండల కన్వీనర్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానందిపల్లె పంచాయతీలో ఎంపిడిఒ మహబూబ్‌బీ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటులో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేశారని అన్నారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు సగిలి సుదర్శన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క బిడ్డ తల్లి గర్భంలో మూడోనెల నుండి 60 సంవత్సరాల వరకు మంచి ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి అంకన గురువిరెడ్డి ,స్పెషలాఫీసర్, మురళీధర్ రెడ్డి, ఎంపిపి నారాయణ మాజీ ఎంపీపీ సుధా రామకృష్ణారెడ్డి, మహానంది పల్లి సర్పంచ్ డి. సృజన శ్రీని వాస రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, వైసిపి నాయకులు పుల్లారెడ్డి, గోవింద రెడ్డి, తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు. **బి.కోడూరు :** ప్రతి కుటుంబానికీ రూ. 5 లక్షల ఉచిత వైద్య అందజేస్తామని సింగిల్ విండో ప్రెసిడెంట్ కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మున్నెల్లి పంచాయతీ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. సుమారు 35 మంది ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో 104 జిల్లా సమన్వయకర్త డి. మర్కరెడ్డి, బి కోడూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ ఓబుల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి. సర్పంచ్ యం. గురయ్య, తహశీల్దార్ విద్యాసాగర్. ఎంపిడిఒ భాస్కరరావు, వెలుగు ఎపిఎం సీతారాంరెడ్డి. పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ వినీత్‌కుమార్ రాజు ,డాక్టర్ ఉదయ్ కిరణ్, డాక్టర్ హామీదా బేగం, డాక్టర్ బస్వంత్ కుమార్ రెడ్డి, డాక్టర్ కవిత, సి హుస్సేనయ్య, వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్, జాన్ విలియం, వెలుగు సిబ్బంది, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

డాక్టర్ నరాల రామారెడ్డికి గడియారం సాహిత్య పురస్కారం

ప్రజాశక్తి- కడప అర్బన్

ప్రసిద్ధ అవధానకవి డాక్టర్ నరాల రామారెడ్డి 'మహాకవి' డాక్టర్ గడియారం వేంకట శేషశాస్త్రి 42వ సాహిత్య పురస్కారానికి ఎంపికయినట్లు రచన సాహిత్య వేదిక కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి పేర్కొన్నారు. పురస్కార ప్రదాన సభ రచన సాహిత్య వేదిక, గడియారం కుటుంబీకుల సంయుక్త ఆధ్వర్యంలో నవంబరు 5న ఉంటుందని తెలిపారు.

ఖాజీపేటలో కొండ చిలువ ప్రత్యక్షం

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక మెయిన్ బజార్‌లోని మసీదు సమీప ప్రాంతంలో ఓ పెద్ద కొండచిలువ మంగళవారం ప్రత్యక్షమైంది. ఈ విషయాన్ని స్థానికులు గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. అటవీ శాఖ అధికారులు సంఘటన ప్రాంతానికి చేరుకుని కొండచిలువను స్వాధీనం పట్టుకుని సమీప అటవీ ప్రదేశంలో వదిలారు. కొండచిలువను చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున గూమికూడారు. కొండచిలువను చూసి కొందరు భయాందోళనకు గురయ్యారు. అటవీ అధికారుల రాకతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

పట్టణంలోని మసీదు పక్కన ఉన్న కొండచిలువ

వేంపల్లె షరీఫ్ కథా సాహిత్యంపై పరిశోధన

ప్రజాశక్తి - వేంపల్లె

కడప జిల్లా వేంపల్లెకు చెందిన సీనియర్ కథా రచయిత డాక్టర్ వేంపల్లె షరీఫ్ సాహిత్యం యోగి వేమన యూనివర్సిటీలో పిహెచ్‌డి పరిశోధనకు ఎంపికైంది. పాతికేళ్లుగా సాహిత్య సృజన చేస్తున్న షరీఫ్ ఇప్పటిదాక 7 పుస్తకాలు రచించారు. వాటిల్లో జుమ్మా, టోపీ జబ్బార్, తియ్యని చదువు పుస్తకాలు ప్రసిద్ధమైనవి. జుమ్మా కన్నడ, ఆంగ్ల భాషల్లోకి అనువాదమై అక్కడ కూడా ఆదరణ పొందింది. కర్ణాటక ప్రభుత్వం 2018లో జుమ్మా పుస్తకాన్ని ఉత్తమ కథా సంకలనంగా ప్రకటించి గౌరవించింది. 2012లో భారత ప్రభుత్వం ఈ పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం ప్రకటించింది. పలు రాష్ట్ర, జాతీయ సంకలనాల్లో ఈయన కథలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా రాయలసీమ గ్రామీణ ముస్లిం జీవితాలను ఆధారం చేసుకుని షరీఫ్ కథలు రాశారు. మత సామరస్యం, మానవ సంబంధాలు, వివక్ష, పేదరికం, వ్యవసాయం వంటి అంశాలు ఆయన కథల్లో కనిపిస్తాయి. ఇటీవలే తెలుగులో నలభై ఏళ్ల లోపు వయసున్న 40మంది ఉత్తమ రచయితల కథాసంకలనం యువ-అండర్ ఫార్టీ పుస్తకానికి సంపాదకత్వం వహించారు. ఆయన రాసిన తెలుగు కథ తెలుగునాట నాటకంగా ప్రదర్శితమైంది. ఆ మేరకు షరీఫ్ రచనలను పిహెచ్‌డి పరిశోధనలకు ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ నుంచి ఆయనకు సమాచారం అందింది. షరీఫ్ సాహిత్యంలో సామాజిక, సాంస్కృతిక అంశాలు ఎలా ప్రతిఫలించాయో ఈ పరిశోధనల్లో విశ్లేషణ చేయనున్నారు.

తవ్వా ఓబుల్‌రెడ్డి జీవితం, సాహిత్యంపై..

చాపాడు : మైదుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కథా రచయిత తవ్వా ఓబుల్ రెడ్డి జీవితం-సాహిత్యం అనే అంశంపై యోగి వేమన యూనివర్సిటీలో పిహెచ్‌డి పరిశోధనకు ఎంపికైంది. పాతికేళ్లుగా రచనలు చేస్తున్న తవ్వా ఓబుల్‌రెడ్డి చరిత్రకారుడిగా, పాత్రికేయుడిగా జిల్లా వాసులకు, సాహితీ లోకానికి చిరపరిచితులు. ఇటీవల కడుపాత్రం కథాసంపుటిని వెలువరించారు. తవ్వా ఓబుల్‌రెడ్డి గండికోట అనే చరిత్ర పరిశోధనాత్మక పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకానికి 2013లో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ పర్యాటక గ్రంథంగా పురస్కారం లభించింది. అలాగే కడపకథ పేరుతో కడప జిల్లా రచయితలు రాసిన 48 కథల సంకలనానికి సంపాదకత్వం వహించారు. రాయలసీమ వైభవం, తెలుగు పౌరుషం, సంగీతపరిచయ దీపిక అనే పుస్తకాలను సంకలనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పాఠ్యపుస్తకాల రచయితల బృందం సభ్యునిగా 3, 6, 7 తరగతుల తెలుగు పుస్తకాల రూపకల్పనలో పాల్గొన్నారు. అనేక కవితలు, వ్యాసాలను రచించారు. తెలుగు భాషోద్యమ సమాఖ్యలో ఓబుల్‌రెడ్డికి ప్రాతినిధ్యం ఉంది. 2022లో రాష్ట్ర ప్రభుత్వంచే 'గిడుగు పురస్కారం'తో పాటు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. పలు కథా సంకలనాల్లో ఈయన కథలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఓబుల్ రెడ్డి జీవితం, రచనలను పిహెచ్‌డి పరిశోధనలకు ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ నుంచి ఆయనకు సమాచారం అందింది. ఈ సందర్భంగా రచయిత వైవియు వైస్ ఛాన్సలర్ చింతా సుధాకర్‌కు, రిజిస్ట్రార్ ఆచార్య వైపి వెంకట సుబ్బయ్యకు, పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య పి.రమాదేవికి, సిపి బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రాంప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



విభిన్నప్రతిభావంతులకు అండగా ఉందాం

జమ్మలమడుగు రూరల్ : మానసికంగా కృంగిపోయినా, కృంగిపోతున్న వారికి మానవతా దృక్పథంతో అందరం అండగా ఉందామని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి భార్గవి అన్నారు. మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఆమె గూడెం చెరువులోని మానసిక వికలాంగుల భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారి సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. పిల్లలకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మనో వికాస కేంద్రం చంద్ర, న్యాయవాదులు మహేశ్వరి, జ్యోతి రాణి, సుబ్బారావు, నాగార్జునరెడ్డి, సురేంద్రారెడ్డి, సంధ్యారాణి, మునీరా, న్యాయవాదులు పాల్గొన్నారు.

పశువులకు వైద్య సేవలు అందించాలి

ముద్దనూరు : పశు వైద్యులు, సిబ్బంది ఆయా గ్రామాల్లో ఉంటూ సకాలంలో పశువులు, జీవాలకు వైద్య సేవలు అందించాలని జమ్మలమడుగు డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు సిబ్బందికి సూచించారు. స్థానిక పశువైద్యశాలలో మంగళవారం డిడి ఆధ్వర్యంలో ముద్దనూరు, కొండాపురం మండల పశు వైద్యులు, పారా వెటర్నరీ సిబ్బంది, విఏహెచ్, గోపాలమిత్రలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. కడప డిఎల్ డీఏ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, మండల పశువైద్యాధికారి వాసా శ్రీనివాస పలు సూచనలు చేశారు.

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని చిన్నకత్తెరపల్లెలో విద్యుదాఘాతంతో రాచవీటి ఉత్తప్ప (47) మృతి చెందినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తప్ప వ్యవసాయం చేసుకుంటూ, జీవాలు పెంపకం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి ఉత్తప్ప ఓబులేసుతో కలిసి చాకలిగాని పలుగుగుట్ట వద్ద ఉన్న ఓబులేసు పంటకు కాపలా ఉండేందుకు వెళ్లారు. అదే సమయంలో మోటరు వద్ద అలికిడి కావడంతో ఉత్తప్ప చూసేందుకు వెళ్లాడు. అక్కడ స్టార్టర్‌కు అమర్చిన కరెంట్ తీగలు ఊడిపోయి కింద ఉన్నాయి. వాటిని గమనించని ఉత్తప్ప విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ఆసుపత్రికి తరలించి, మృతుని కుమారుడు శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కొత్తూరులో చోరీ : రూ.5 లక్షల నగదు అపహరణ

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండల కేంద్రంలోని కొత్తూరు గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం చోరీ జరిగింది. కొత్తూరు గ్రామంలోని అనంత వేణుగోపాల్ అనే వ్యక్తి ఇంట్లో రూ.5లక్షలు నగదు అపహరించారు. వేణుగోపాల్ దంపతులు ఉపాధి నిమిత్తం మండల కేంద్రంలో చిన్నపాటి హెూటల్ నడుపుకుంటున్నారు. రోజువారీగానే హెూటల్‌కు వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగిలిపోవడంతో ఇంట్లోకి వెళ్లి చూడగానే బీరువా పగల గొట్టి దొంగతనం జరిగినట్లు గుర్తించారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ విద్యాసాగర్ సంఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. అలాగే మద్దిరెడ్డిపల్లి గ్రామంలోని దళితవాడకు చెందిన భాస్కర్ అనే మోటర్ మెకానిక్ ఇంట్లో 4 మోటర్లు సోమవారం రాత్రి దొంగలించినట్లుగా సమాచారం. 24గంటలు గడవక ముందే మండలంలో రెండు దొంగతనాలు జరగడంపై ప్రజలు భయాందోళనలో ఉన్నారు.

20 మద్యం బాటిళ్లు సీజ్, వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని వి రాజుపాలెంలో అక్రమంగా లిక్కర్ బాటిల్స్‌ను అమ్ముతున్న మస్తాన్‌వలి అనే వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి, అతని వద్ద నుండి 20 లిక్కర్ బటిల్స్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ మైనుద్దిన్ తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. బెల్ట్‌షాపుల నిర్వహణకు దూరంగా ఉండాలన్నారు క్రికెట్ బెట్టింగులకు పాల్పడవద్దని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది గంగాధర్ పాల్గొన్నారు.

సర్వర్ల మొరాయింపుతో తిప్పలు

సర్వర్ పనిచేయక ఆగిన రేషన్ బండి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మొరాయిస్తున్న సర్వర్‌లతో బియ్యం కార్డు దారులకు తిప్పలు తప్పడం లేదు. రేషన్ పంపిణీ మొదలై పది రోజులు కావస్తున్నా పంపిణీ తీరు అస్తవ్యస్తంగా తయారైంది. ఐదు రోజుల నుంచి సర్వర్ పూర్తిగా పనిచేయకపోవడంతో నిత్యవసర సరుకు పంపిణీ ముందుకు సాగడం లేదు. రేషన్ తీసుకోవడానికి ఎన్ని రోజులు తిరగాలని, ఎప్పుడు వెళ్ళినా సర్వర్ సమస్య అంటూ సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు. తమకు ఇదేం కర్మ అని కార్డుదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికీ బండి అంటూ గొప్పలు తప్ప, తమకు తిప్పలు తప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చౌక దుకాణాల్లో డీలర్ల వద్ద ఇష్టం వచ్చినప్పుడు వెళ్లి బియ్యం తెచ్చుకునే వాళ్లమని అదే ఎంతో నయమని అంటున్నారు. తీరా ఇప్పుడు బియ్యం పొందేందుకు అష్టకష్టాలు పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటివరకు 35శాతం మాత్రమే పంపిణీ జరిగినట్లు అధికారులు చెబుతున్నారు.

నెట్‌వర్క్ సంస్థకు బిల్లులు చెల్లించకే అవస్థలు

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం నియంత్రణ చేసే సంస్థలకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో సర్వర్ ఆఫ్ చేయడంతో ఈ సమస్య తలెత్తిందని ఎండియు ఆపరేటర్లు అంటున్నారు.

నేటి నుంచి మాన్యువల్‌గా ఇవ్వడానికి సిద్ధం

సర్వర్ పనిచేయకపోవడంతో రేషన్ బియ్యం బుధవారం నుంచి మాన్యువల్‌గా ఇచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మాన్యువల్‌గా ఇవ్వడం వల్ల రేషన్ పక్కదారి పడుతుందని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. రేషన్ దారులు రేషన్ తీసుకోకుండా కూడా ఇచ్చినట్లు డీలర్లు రాసుకునే అవకాశం ఉంది.

అధికారుల పర్యవేక్షణతో పంపిణీ చేస్తాం

రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో ప్రతి రేషన్ షాప్‌ను పర్యవేక్షిస్తూ పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటా. ఎలాంటి అవకతవకలు లేకుండా పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశాం.

- గోవిందరావు మోరే, డిటి, పౌర సరఫరాల శాఖ

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుదాం

వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని ఆరోగ్య వంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం జమ్మలమడుగు మండలంలోని గోరిగనూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎవరికి ఆలోచన లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్ ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ శిబిరంలో 11 రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తారన్నారు. అవసరాన్ని బట్టి వారికి అన్ని పరీక్షలు ఇక్కడే నిర్వహించి తగు వైద్యం అందిస్తూ ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తారని సుధీర్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో గొనిగనూరు సర్పంచ్ పందింటి మత్తయ్య, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, వైద్య , మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

చాపాడు : ప్రజల చెంతకే వైద్య సేవలు అందేలా వైఎస్ జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. మంగళవారం మైదుకూరు మండల పరిధిలోని మిట్టమానుపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్సలు చేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు తిరుపాల్‌రెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మదీనా దస్తగిరి, మైదుకూరు వైసిపి మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి,సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. చాపాడు మండలం వెదురూరు గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, మండల వైద్యాధికారులు, గృహ సారథుల మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి యల్లారెడ్డి, చిన్న వీరారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముద్దనూరు : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి భరోసా అని ఎంపిపి-1 వీర రేణుక, సర్పంచ్ పల్లా గంగయ్య అన్నారు. మండలంలోని ఉప్పలూరు గ్రామం ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం రేణుక, గంగయ్య ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆయా గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రజలకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్ డిసి రామునాయక్, ఎంపిడిఒ సూర్య నారాయణరెడ్డి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ చంద్రమోహన్, మాజీ ఉప సర్పంచ్ గోపాలకృష్ణ, వైసిపి నాయకులు వీర ప్రతాప్, సచివాలయం కార్యదర్శి విజయభారతి, ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఉమారాణి పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షలో పాల్గొన్న ఎంపిపి, సర్పంచ్

ఆహా క్యాంటీన్లతో మరో సువర్ణాధ్యాయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ఆహా క్యాంటీన్ల ఏర్పాటు వైసిపి పాలనలో మరో సువర్ణాధ్యాయమని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్ సమీపంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాటిని ఆహార పదార్థాలను రుచి చూసి చాలా బాగున్నాయని తెలిపారు. ఆస్పత్రికి వచ్చే పేదలకు తక్కువ ధరకే రుచికరమైన ఆహారాన్ని అందించడంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చాలా అద్భుతమైనదని ప్రశంసించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వేల్పుల శివమ్మ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ సురేష్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల చైర్మన్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ సుబ్బారావు, మెప్మా అధికారి ఎల్.గంగులయ్య, చంద్రమౌళి, వైస్ చైర్పర్సన్ సింగరయ్య, కౌన్సలర్స్ పొచ్చిరెడ్డి, పుల్లమ్మ, గౌరినాథ్, మెప్మా సిబ్బంది రాసులమ్మ, ఉషారాణి, ఆర్పీలు, లక్ష్మీసాయి, లావణ్య, ఆశ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తప్పల్లేని ఓటరు జాబితాను తయారు చేద్దాం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

అందరం కలిసి తప్పుల్లేని ఓటరు జాబితాను తయారు చేద్దామని జమ్మలమడుగు ఆర్‌డిఒ జి. శ్రీనివాసులు కోరారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో మంగళవారం ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితాపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఎర్రగుడి, చామలూరులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు జమ్మలమడుగు నియోజకవర్గంలో కొత్తగా 7,933 మందిని చేర్చమన్నారు. 11,967 ఓట్లను తొలగించామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిఎల్‌ఒలు కలిసి ఒక మంచి ఓటరు జాబితాను తయారు చేద్దామని ఆయన చెప్పారు. 2024లో పకడ్బందీగా ఎన్నికలు జరుగుతాయని, అందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ షఫీ, సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వలి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచ్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కొత్తపల్లి మేజర్ పంచా యతీలో మంగళవారం జరు గుతున్న సర్వసభ్య సమావేశాన్ని సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి బహిష్కరించారు. పంచాయతీ సర్పంచ్ అయిన తనకు తెలియకుండా అజెండాను తయారు చేసి సభలో ప్రవేశపెట్టడంతో ఆయన తన సభ్యులతో కలిసి బయటకు వచ్చారు. అనంతరం శివచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అజెండా తీర్మానాలు సరి లేకపోవడంతో సర్వసభ సమావేశం వాయిదా వేయాలని అడిగామన్నారు. ఇందుకు డిపిఒ ప్రభాకర్‌రెడ్డి మెజార్టీ సభ్యులు తీర్మానం మేరకు సమావేశం నిర్వహించవచ్చని తెలిపారన్నారు. పంచాయతీ పరిధిలో జరుగుతున్న జగనన్న కాలనీ పనులకు సంబంధించిన ట్యాంకర్లతో తోలుతున్న నీటి సరఫరా బిల్లులను అజెండాలో చేర్చుకపోవడం అన్యాయమని, జగనన్న కాలనీలో పనులు నిలిచిపోయే ప్రమాదం ఉందని చెప్పినా వినిపించుకోలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి వార్డు సభ్యులను ప్రలోభాలకు గురిచేసి తాను చెప్పింది జరగాలని పంచా యతీలో నియంతలా వ్యవ హరిస్తున్నారన్నారు. పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించే మమ్ములను ప్రోత్స హించాల్సిందిపోయి ఆయనే అడ్డుగా నిలిచారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు. **పోలీసుల భద్రతతో సమావేశం :** సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ఉప సర్పంచ్ సమావేశం బహిష్కరించిన అనంతరం జిఒ నెంబర్ 227 ప్రకారం మెజార్టీ సభ్యుల ఆమోదంతో 15 వార్డు మెంబర్ సుమలత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అజెండాలో 78 అంశాలను పొందుపరచగా, 25 అంశాలను ఆమోదిస్తూ తీర్మానం చేశారు. సమావేశానికి ఒక డిఎస్‌పి స్థాయి అధికారి, ముగ్గురు సిఐలు, పదుల సంఖ్యలో పోలీసులతో భద్రత కల్పించారు.


మాట్లాడుతున్న సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి

మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్‌కు బెదిరింపు కాల్స్

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : తనను స్థానిక రామేశ్వరానికి చెందిన బండి నరసింహులు అనే వ్యక్తి ఫోన్ చేసి దుర్భాషలాడుతూ, బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నట్లు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని ప్రొద్దుటూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వైఎస్ జబివుల్లాకు తెలిపారు. తాము ఏదైనా మీడియా సమావేశాలు పెడితే తమకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని జాబివుల్లా, 22వ వార్డ్ కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రతిపక్ష పార్టీగా స్పందిస్తే కుటుంబ సభ్యులపై అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు. గతంలో కూడా బెదిరింపు కాల్స్ వచ్చాయని పోలీసులకు తాము ఫిర్యాదు చేశామన్నారు. అయితే ఇంతవరకు స్పందన లేదన్నారు. ప్రస్తుత ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ వచ్చిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని ఎస్‌పికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హమీద్, పాణ్యం సుబ్బా రాయుడు, నడింపల్లి చాంద్‌బాషా, పాల సుబ్బారాయుడు, మధుబాబు పాల్గొన్నారు

పోలీసుస్టేషన్లలో ఎస్‌పి ఆకస్మిక తనిఖీ

ఎర్రగుంట్ల : జమ్మలమడుగు సబ్-డివిజన్ పరిధిలోని ఎర్రగుంట్ల, కలమల్ల పోలీస్‌స్టేషన్‌లను ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లోని పరిసరాలను పరిశీలించారు. ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. 'దిశ' రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించారు. ఎస్ఐలు ప్రవీణ్‌కుమార్, కృష్ణంరాజు నాయక్, సంజీవరెడ్డికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట జమ్మలమడుగు డిఎస్‌పి నాగరాజు, ఎర్రగుంట్ల అర్బన్ సిఐ ఈశ్వరయ్య, కొండాపురం సిఐ వేణుగోపాల్, సిబ్బంది ఉన్నారు. **మైలవరం :** మండల పరిధిలోని తలమంచిపట్నం పోలీస్‌స్టేషన్‌ను ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం అక్కడి పరిసరాలను పరిశీలించి, పచ్చదనం పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు డిఎస్‌పి నాగరాజు, జమ్మలమడుగు రూరల్ సిఐ గోపాల్‌రెడ్డి, తలమంచిపట్నం ఎస్ఐ గోపినాథ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** ట్రాఫిక్, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ సూచించారు. మంగళవారం జమ్మలమడుగు అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్, జమ్మలమడుగు రూరల్ సర్కిల్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జమ్మలమడుగు అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. దొంగతనాలను అరికట్టేందుకు గస్తీ ముమ్మరం చేయాలన్నారు. స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన దిశ రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించారు. జమ్మలమడుగు డిఎస్పి నాగరాజు, అర్బన్ సిఐ సదాశివయ్య, రూరల్ సిఐ గోపాల్‌రెడ్డి, ఎస్ఐ సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణా జలాల పునఃపంపిణీలో రాష్ట్రానికి తీరని నష్టం : తులసిరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కృష్ణా జలాల పునఃపంపిణీ నోటిఫికేషన్ ఆంధ్ర రాష్ట్రానికి తీరని నష్టం అని కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. స్థానిక కళ్యాణమండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల పునఃపంపిణీకి ఈనెల 6న బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు విధివిధానాలు నిర్ణయిస్తూ మోడీ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం బాధాకరమన్నారు. రాబోవు రోజుల్లో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా నదికి సంబంధించి నికరజలాలు, మిగులు జలాలు రావన్నారు. పర్యవసానంగా కడప, అనంతపురం, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో 56లక్షల ఎకరాల సాగుభూమి బీడుగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఇన్‌ఛార్జి నజీర్, జిలాన్, సైమన్, రామాంజనేయులు, హుదూద్‌ఖాన్, భాస్కర్, మహ్మద్, చంద్రమౌళి, లీలారాణి, నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న వినయ్, నాయకులు పాల్గొన్నారు.

మోడల్ టౌన్ అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మోడల్ టౌన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంగళవారం ఆర్అండ్‌బి అతిథిగృహంలో కలెక్టర్ విజయ్‌రామరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డితో కలిసి శాఖల వారీగా సమీక్షిం చారు. ఈ పనులను డిసెంబర్ 20 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ వెంకటేష్, కమిషనర్ నరసింహారెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలు కలెక్టర్‌కు వారి సమస్యలు విన్నవించుకున్నారు.

కలెక్టర్‌కు అర్జీలిస్తున్న ప్రజలు

మార్కెట్‌లో చిరుధాన్యాలకు గిరాకీ

ప్రజాశక్తి - చాపాడు

ఆత్మ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎన్.ఓబాయిపల్లి ఆర్‌బికెలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సునీల్ రైతుల సమస్యలకు పరిష్కారాలు చూపారు. వరి, ఇతర ఆరుతడి పంటలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం సాగైన పంటలు ఆశాజనకంగా ఉన్నాయని, ఎలాంటి మందులు అవసరం లేదన్నారు. ఆరుతడి పంటలు సాగు చేసే రైతులు చిరుధాన్యాలపై దృష్టి సారించాలని సూచించారు. చిరుధాన్యాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. యూరియా అవసరం మేరకు మాత్రమే వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఆత్మ పీడీ డాక్టర్ విజయలక్ష్మి, అదనపు పీడీ పద్మలత, ఎఒ మ్యాగీ, శివశైలజ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సిట్ కార్యాలయంలో విచారణ కక్ష సాధింపే

ప్రజాశక్తి - ఖాజీపేట

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్‌ను మంగళవారం తాడేపల్లిలోని సిట్ కార్యాలయంలో విచారించడం కక్ష సాధింపులో భాగమేనని టిడిపి సీనియర్ నేత రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దుంపలగట్టులో తన నివాసంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నారా లోకేష్ అంటే భయం ఎందుకని ప్రశ్నిస్తూ.. ఇది వైసిపి మార్కు నీచ రాజకీయమని విమర్శించారు. వైసిపి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి అక్రమంగా రాజకీయ కక్షతో రెండేళ్ల ముందు ఇచ్చిన కేసులో చంద్రబాబును 1వ, లోకేష్‌ను 14వ ముద్దాయిగా చేర్చుతూ సిఐడి కేసు పెట్టడం నీచమన్నారు. సిఐడి జగన్ జేబు సంస్థగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టులో తన ప్రమేయమే లేదంటూ నిసిగ్గుగా అబద్ధాలు చెప్పిన జగన్, చంద్రబాబుకు వ్యతిరేకంగా వైసిపి నేతలు మాట్లాడినప్పుడు, చంద్రబాబు ప్రస్తావన వచ్చినప్పుడు జగన్ ముఖంలో ఆనందం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో టిడిపి మండల నేతలు రెడ్యం నాగేశ్వర్‌రెడ్డి, చింతకుంట సుభాన్ బాషా, మున్నెల్లి సుబ్బరాయుడు, బండి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జగన్ పాలనలో నాయీ బ్రాహ్మణులకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వైసిపి పాలనలో నాయీ బ్రాహ్మణులకు అధిక ప్రాధాన్యత లభించిందని ఎబిఎన్‌హెచ్‌పిఎస్ అధినేత్రి భవ్య దొడ్ల వాగు పేర్కొన్నారు. పులివెందులలో నూతనంగా ఎన్నికైన నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తొండమల్ల పుల్లయ్య మంగళవారం భవ్యను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన పుల్లయ్యను భవ్య ఘనంగా సత్కరించారు. అనంతరం భవ్య మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు కూడా నేటి సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న నాయీ బ్రాహ్మణులను జగన్ ఆదరించడం గొప్ప విషయమన్నారు. నాయీ బ్రాహ్మణులకు తోడుగా నిలవాలని పుల్లయ్యను ఆమె కోరారు. చైర్మన్ పుల్లయ్య మాట్లాడుతూ తనకు అప్పగించిన చైర్మన్ పదవికి న్యాయం చేస్తానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి తన వంతు పాటుపడతానని చెప్పారు.

పుల్లయ్యను సన్మానిస్తున్న భవ్యశ్రీ

దిశ చట్టం, సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి -చాపాడు

విద్యార్థులు దిశ చట్టం, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు, మహిళల రక్షణ కోసం దిశ చట్టాన్ని అమలులోకి తెచ్చారన్నారు. ఆకతాయిల కారణంగా ఇబ్బందులు పడుతున్న అమ్మాయిలు దిశ యాప్ ద్వారా రక్షణ పొందాలన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు అధికమయ్యాయని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌస్‌మొద్దిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకోవాలి

ప్రొద్దుటూరు : దేశంలోని ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్(యంపిజె) రాష్ట్ర కార్యదర్శి షేక్ సలీం కోరారు. యంపిజె ఆధ్వర్యంలో 'చెక్ యువర్ ఓట్ ఎన్రోల్ యువర్ ఓట్' కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఓటు అన్నది పౌరుని హక్కు అన్నారు. ఈ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇసి సుమారు 27లక్షల 17వేల ఓట్లను తొల గించినట్లు తెలిపారని, వీటిలో చాలా వరకు దొంగ ఓట్లు నమోదయ్యాయని వారి దృష్టికి వచ్చిందన్నారు. పట్టణ అధ్యక్షుడు హుశేన్‌బాషా, నజీర్ అహ్మద్, కార్యదర్శి అస్లం, కోశాధికారి ఇస్మాయిల్, జమాతె ఇస్లామిహింద్ పట్టణ అధ్యక్షులు షపీవుల్లా, రఫి పాల్గొన్నారు.

శ్రీకృష్ణ గీతాశ్రమము, ప్రొద్దుటూరు.
ప్రకటన

దేవాదాయశాఖ శ్రీకృష్ణ గీతాశ్రమము, ప్రొద్దుటూరు నందు శ్రీ నామా ఎరుకలయ్య, శ్రీమతి నామా కమాలాక్షుమ్మ గారి ఆరాధన ఉత్సవాలు 12-11-2023 నుండి 21-11-2023 వరకు 10 రోజుల పాటుగా జరపవలేనని నిశ్చయించడమైనది. ఈ కార్యక్రమానికి ఆశ్రమ ప్రాంగణంలో ఎకరా విస్తీర్ణంలో పైపు పందిర్లు, షామియానాలు ఏర్పాటు, పూల డెకరేషన్, అలంకరణ, మైక్‌సెట్టు, మరియు జనరేటర్ ఏర్పాటు, పూల డెకరేషన్ చేయుటకు మరియు భక్తులకు అన్నదానము రోజుకు 400 మందికి మొదలగు వాటికి ఆసిక్తగల వారి నుండి కొటేషన్లు 17-10-2023వ తేది సాయంత్రం 5.00 గంటలలోపు కార్య నిర్వహణాధికారి కార్యాలయం శ్రీకృష్ణ గీతాశ్రమం నందు అందజేయాలని తెలుపడమైనది.

సి. శంకర బాలాజీ
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
శ్రీకృష్ణగీతాశ్రమం, ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్,
ప్రొద్దుటూరు టౌన్, వైయస్ఆర్ జిల్లా.

OFFICE OF THE RECOVERY OFFICER -1/2
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)
1st Floor, Triveni Complex
Abids, Hyderabad 500001
DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/133/2023 14-09-2023

Punjab National Bank
Versus
Sartaj Alamuru

To
(CD 1) Sri Alamuru Sartaj,
S/o Alamuri Emama Hussaaian,
H.NO.1-25, Chapadu, 1st Ward,
Kadapa, Andhra pradesh-516355.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/668/2021 an amount Rs. 2623950.00 (Rupees Twenty Six Lakhs Twenty Three Thousand Nine Hundered Fifty Only) along with pendente llite and future interest @ 9.75 % Simple Interest Yearly w.e.f. 14/12/2021 till realization and costs of RS .81505 (Rupees Eighty One Thousands Five Hundered Five Only) has become due against you (Jointly and severally/ Fully /Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Instituitions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on 02/11/2023 at 10.30 a.m. for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also be liable to pay:

(a) Such interests as is payable for the peroid commencing immediately after this notice of the certificates/ execution proceedings.

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: 14/09/2023

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL
HYDERABAD(DRT 2)